

దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు

# చేరికల జోష్

- రాయపోల్, మిరుదొడ్డి మండలాల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు షాక్
- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటన

రాయపోల్, నవంబర్ 13: బీఆర్ఎస్‌లో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆదివారం దౌల్తాబాద్ మండలంలోని మల్లేశంపల్లి సర్పంచ్ దారా సత్యనారాయణ,ఎంపీటీసీ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శివంది భాస్కర్ ఆధ్వర్యంలో బీజేవైఎం దౌల్తాబాద్ మండల కార్యదర్శి కౌడ నరేశ్‌తో పాటు పుర్ర రాజు,సంజు,సిద్దు, సందీప్,అంజిభాను, సాబెర్ తదితరులు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు గులాబీ కాండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అశోక్, బాలయ్య, వలి, గౌస్, షాదుల్లా మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**రాయపోల్ మండలంలో...**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుడ్‌బై చెప్పి ఆపార్టీ నాయకులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు రాష్ట్ర నాయకుడు అన్నారెడ్డిగారి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.అదివారం సాయంత్రం దౌల్తాబాద్ మండలం చెట్లనర్సంపల్లి, దౌల్తాబాద్ మండలం కొనాయపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోతరెడ్డిపేట వెంకట్‌రెడ్డి,రాయుడు రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వేమ శ్రీను, వైస్ ఎంపీపీ అలి శేఖర్‌రెడ్డి, ఇందూప్రియాల్ సర్పంచ్ శ్యామలాకుమార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంభగ యాదగిరి, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు మహ్మద్ షాదుల్లా, సోషల్ మీడియా గ్రామ అధ్యక్షులు బాలకృష్ణ, శ్రీశైలం, నవీన్‌చారి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌ను తట్టుకునే శక్తి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లేదు**

మిరుదొడ్డి, నవంబర్ 13: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను తట్టుకునే శక్తి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి టౌన్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షుడు కుమార్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఐలయ్య, నాయకులు సాయికుమార్, రమేశ్, నరేశ్, శేఖర్ పాల్గొన్నారు.



మిరుదొడ్డి: బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

# హ్యాట్రిక్ సీఎం కేసీఆర్

- దుబ్బాక ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి గెలుపు పక్కా
- నిస్వార్థ నాయకుడు, మోసగాడికి మధ్య జరుగుతున్న యుద్ధం
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం




గోసాన్‌పల్లిలో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక, నవంబర్ 13: 'ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. తెలంగాణలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ..దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి (కేపీఆర్) గెలుపు ఖాయం' అని బీఆర్ఎస్ దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి స్పష్టం చేశారు. దుబ్బాకలో నిస్వార్థ నాయకుడు, మోసగాడికి మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. దుబ్బాక మండలం గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి, అప్పనపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిస్వార్థ నాయకుడైన దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా, దుబ్బాక ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపిద్దామన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలకు వచ్చే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలబోయిన నారాగౌడ్, తిరుపతిరెడ్డి, హరిబాబు, నర్సింహులు, రాజయ్య పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యం

దుబ్బాక,నవంబర్13: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆర్ఎల్ఆర్ (రామలింగారెడ్డి సేన) విస్తృత ప్రచారం చేస్తామని ఆ సంఘం అధ్యక్షుడు పడాల రాజు స్పష్టం చేశారు. దుబ్బాకలో సోమవారం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డిపై అభిమానంతో దుబ్బాకలో 30 మంది సభ్యులతో ఆర్ఎల్ఆర్ సేన (రామలింగారెడ్డి) ఏర్పాటు చేశామన్నారు. ఓటమి భయంతో యువత, బీఆర్ఎస్ నాయకులను తన వైపు తిప్పుకునేందుకు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. దుబ్బాక ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, ఇక్కడ గులాబీ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి సూచనలతో దుబ్బాక పట్టణంలో ఆర్ఎల్ఆర్ సేనా ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, పర్స కృష్ణ, ఆర్ఎల్ఆర్ సేన నాయకులు ఆస వినోద్, స్వామి, శేఖర్, శ్రీకాంత్, రాజశేఖర్, రాజేశ్ పాల్గొన్నారు.



పెద్దగుండవెల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ నాయకులు ఎల్లు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి తదితరులు

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**దుబ్బాక మండలంలో బీజేపీకి షాక్**

దుబ్బాక,నవంబర్13: దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ దుబ్బాక మండల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి, అప్పనపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సద్ది రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.



18వ వార్డు ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ వనిత, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి భూపేశ్, నాయకులు

## గులాబీ జెండాను ఎగురవేద్దాం

- ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి

దుబ్బాక టౌన్, నవంబర్ 13: అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి గుండు భూపేశ్, కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, గోనెపల్లి దేవలక్ష్మిసంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీధర్, భూంరెడ్డి, బట్టు ఎల్లం, బండి రాజు, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం దుబ్బాక పట్టణం 18, 16 వార్డులతో పాటు చెల్లాపూర్ వార్డుల్లో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారలో నాయకులు దేవేందర్, మధు, భగవాన్, రమణ, పండు, రేపాక పుష్ప, రాజేశ్వరి, దుబ్బయ్య, భాను, రామరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి

## కేంద్రం కుట్రలను తిప్పి కొట్టిన మంత్రి తన్నీరు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 13: కేంద్రం రైతుల నుంచి లావన్ పట్టా భూములను తీసుకోవడానికి చేసిన ప్రయత్నాన్ని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అడ్డుకొని రైతుల భూములను కాపాడారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మిరుదొడ్డి, అందె, అల్వాల, కొండాపూర్ గ్రామాల్లో తొమ్మిది నెలల క్రితం సర్వే చేయించి పేదల భూమిని లాక్కోవడానికి ప్రయత్నించిందన్నారు. ఈ విషయాన్ని మంత్రికి విన్నవిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సంబంధిత కంపెనీ యజమానులు, అధికారులకు హెచ్చరించారన్నారు. దీంతో డ్రోన్ల సహాయంతో చేసే సర్వే ప్రక్రియ నిలిచి పోయిందన్నారు. సమావేశంలో సర్పంచ్ రాములు, ఎంపీటీసీ లక్ష్మీమల్లయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు బాబు, మాజీ ఎంపీటీసీలు బైరయ్య, స్వామి, సీనియర్ నాయకులు కిష్టయ్య, గొల్ల రాములు, సల్లూరి మల్లేశం, ధర్మారం కుమార్, రాధాకృష్ణ, మల్లయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 13: కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దని ఎంపీటీసీల ఫోరం మిరుదొడ్డి మండల అధ్యక్షుడు బాలమల్లేశం గౌడ్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు లింగాల వెంకట్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లిలోప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ బాలకిషన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

మిరుదొడ్డి, నవంబర్ 13: ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఏరాష్ట్రంలో జరిగని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని మాజీ ఎంపీటీసీలు గొట్ట బైరయ్య, దార స్వామి, బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షుడు ధర్మారం కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం మిరుదొడ్డిలో కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు.

## ఎన్నికలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

దుబ్బాక,నవంబర్13: ఎన్నికల నిర్వహణకు భంగం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని, ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని సిద్దిపేట సీపీ సూచించారు. సోమవారం దుబ్బాక సర్కిల్ పరిధిలోని దుబ్బాక, మిరుదొడ్డి, భూంపల్లి పోలీసు స్టేషన్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులపై మరోసారి సిబ్బందికి అవగాహన కల్పించారు. శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా , నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి , దుబ్బాక సీఐ హరికృష్ణ, ఎస్సైలు గంగరాజు, నరేశ్, భువనేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.